www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 16 ఆగస్టు 2025




స్త్రీ బస్సు ప్రారంభించిన మంత్రి

రైట్..రైట్..!

మహిళలకు ఆర్టీసీలో ఉచితం
'స్త్రీ శక్తి'ని ప్రారంభించిన మంత్రి
జిల్లావ్యాప్తంగా హర్షధ్వానాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ఆర్టీసీ బస్టాండ్‌లో ఉత్సాహపూరిత వాతావరణంలో 'స్త్రీశక్తి' పథకాన్ని మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ చరిత్రలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేసే అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం కల్పించడం సువర్ణ అధ్యాయం అన్నారు. రాష్ట్ర జనాభా ఐదు కోట్ల 25 లక్షల మంది ఉంటే, అందులో ఎక్కువమంది మహిళలే ఉన్నారన్నారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో కోటి 42 లక్షల మందికి ఉచిత బస్సు సౌకర్యం ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నామన్నారు. పల్లె వెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ సర్వీసుల్లో ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్, ఓటర్‌కార్డు, రేషన్‌కార్డు చూపించి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. రాష్ట్రంలో 11449 ఆర్టీసీ బస్సు సర్వీసులు ఉంటే అందులో 8,454 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమం అమలు ద్వారా నెలకు రూ.162 కోట్ల భారం పడుతుందన్నారు. ఈ ఖర్చును బడ్జెట్‌రూపంలో ఆర్టీసీకి అందిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని తెలంగాణా, కర్నాటక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నాయన్నారు. కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం మహిళలకు వరం అన్నారు. జిల్లాలో సగటున రోజుకు 41 వేల మంది బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని, ఈ పథకం అమలుతో మరో 30వేల మంది మహిళలు అదనంగా ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామన్నారు. జిల్లాలోని 11 డిపోల పరిధిలోని 177 రూట్లలో 356 బస్సుల్లో మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కల్యాణ్ చక్రవర్తి, ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ మౌర్య, జిల్లా ప్రజా రవాణా అధికారి జగదీష్, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


తిరుమల తిరుపతి దేవస్థానంలో..



స్వాతంత్ర్య ఫలాలను వివరిస్తున్న మంత్రి

'స్వర్ణాంధ్ర' విజన్‌'తో పారదర్శక పాలన



నగర శకటానికి ప్రథమ బహుమతి
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంత్రి
జిల్లావ్యాప్తంగా జెండా పండుగ సంబరాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ ఉత్సవాలు జరుపుకోవాలని, కేంద్రంలో 'అమృత్ మహోత్సవ్ -2047, రాష్ట్రంలో 'స్వర్ణాంధ్ర విజన్ 2047'తో పారదర్శక పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఎస్వీయూలోని తారకరామ స్టేడియంలో శుక్రవారం జరిగింది. కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో కలిసి మంత్రి జాతీయ జెండాను ఎగురవేశారు.

పరిశ్రమలు, ఎపిఐఐసి, వ్యవసాయం, ఉద్యానవనం, ఎపిఎంఐపి, డిఆర్‌డిఎ, మెప్మా, పురపాలక సంస్థ, పర్యాటకం, అగ్నిమాపక శాఖ, విద్యాశాఖలచే నిర్వహించిన వివిధ శకటాలు కనువిందు చేశాయి. తిరుపతి నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన శకటానికి మొదటి బహుమతి, డిఆర్‌డిఎ మెప్మాకు రెండో బహుమతి, అగ్నిమాపక శాఖకు మూడో బహుమతి లభించింది. జిల్లా పంచాయతీ, ఎపిఎస్‌పిడిసిఎల్ శాఖలచే స్వర్ణ నారావారిపల్లికి సంబంధించి ప్రదర్శించిన శకటానికి స్పెషల్ జ్యూరీ అవార్డు లభించింది. పోలీసు జాగిలాలు అతిథులకు పుష్పగుచ్ఛం అందించి వందనం చేశాయి. విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. అక్షరదామ్ స్కూలు చంద్రగిరికి మొదటి బహుమతి, డిపిఎస్ స్కూలుకు రెండో బహుమతి, ఎస్‌ఒఎస్ స్కూలు ఏర్పేడు వారికి మూడో బహుమతి లభించింది. అనంతరం వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. డాగ్‌షోక్‌కు ప్రత్యేక బహుమతి దక్కింది.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికీ సూపర్ సిక్స్ పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ ఫలాలను అందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వాయువేగంతో చేపడుతున్నామన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్లాన్ జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయిలో ప్రణాళికలు తయారు చేశామన్నారు. ప్రస్తుతం ఉన్న జిల్లా జిఎస్‌డిపి, స్థూల జిల్లా దేశీయ ఉత్పత్తి రూ.91,478 కోట్ల నుంచి రూ.1,69,633 కోట్లకు 16.69 శాతం వృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. జిల్లా తలసరి ఆదాయాన్ని 2028-29 నాటికి 6 లక్షల ఒక వెయ్యి 297 రూపాయలకు పెరుగుతుందని అంచనా వేశామన్నారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడానికి జిల్లాలో 80,477 బంగారు కుటుంబాలను గుర్తించామని, 6,197 మార్గదర్శకులు 60,997 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నాయన్నారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించి సాగు ఖర్చు తగ్గించేందుకు జిల్లాలో 36 మందికి పైలెట్ శిక్షణ ఇప్పించి 80శాతం రాయితీపై 282 లక్ష రూపాయలతో 36 డ్రోన్లను సరఫరా చేశామన్నారు. ఈ ఏడాది 10వేల ఎకరాలలో బిందు, తుంపర్ల సేద్య పరికరాలను అమర్చుటకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనుందని, ఇందులో భాగంగా జిల్లాలో 800 ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు. విద్య నాణ్యతను మెరుగుపరచేందుకు జిల్లాలో 613 మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచడానికి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించామన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో భాగంగా 1,457 చౌక దుకాణాల ద్వారా 5,91,259 తెల్లరేషన్‌కార్డుదారులకు 9,299 మెట్రిక్ టన్నుల నాణ్యమైన బియ్యం, జొన్నలు మూడు కేజీలు, రాగులు ఒక కేజీ బియ్యం బదులుగా ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.

తిరుపతి జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, ప్రతిరోజు తిరుమలకు లక్షమంది పర్యాటకులు, యాత్రికులు తిరుపతి జిల్లాను సందర్శిస్తారన్నారు. వారిని మరో రోజు బస చేసేలా జిల్లాలో టెంపుల్ సర్క్యూట్ టూరిజం, బీచ్ టూరిజం, రిసార్ట్స్ ఏర్పాటుతో పర్యాటకంగా జిల్లాలో అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేపడుతున్నామన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నూతన పర్యాటక పాలసీ 2024-25ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వడమాలపేట మండలం, ఎస్‌విపురంలో 190 కోట్లతో 12.70 ఎకరాల విస్తీర్ణంలో ఆబ్జెన్సియర్ కోర్ గ్రూప్ వారిచే పైవ్‌స్టార్ రిసార్ట్ ఏర్పాటు చేశామన్నారు. తూపిలిపాలెం బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు 20 ఎకరాల భూసేకరణ చేసి బీచ్ రిసార్ట్స్, వాటర్‌స్పోర్ట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూలంగా ఉన్నందున తిరుపతి జిల్లాలో ఇప్పటివరకు 131 మెగా, భారీ పరిశ్రమలు రూ.37వేల 154 కోట్ల పెట్టుబడితో 75వేల 791 మందికి ఉపాధి కల్పించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 5,886 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ద్వారా దాదాపు రూ.191 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తులను ప్రారంభించి మరో 12వేల 129 మందికి ఉపాధి కల్పించామన్నారు. ఎపిఐఐసి సేకరించిన 42,091 ఎకరాల భూమిలో ఇప్పటివరకు 29,800 ఎకరాల భూమిని ప్రాథమిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసి 24,300 ఎకరాల భూమిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేటాయించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 74 మంది పారిశ్రామికవేత్తలకు 575 ఎకరాల భూమిని కేటాయించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా 49,546 అర్జీలు స్వీకరించి 45,222 అర్జీలకు పరిష్కారం చూపామన్నారు. డ్రోన్ కెమెరాలతో అసాంఘిక శక్తులకు చెక్ పెడుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జేసీ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు.


సుజాత, ఎస్వీబీసీ ఉద్యోగి
టిటిడిలో ఉత్తమ పురస్కారాలు అందుకున్న ఉద్యోగులు, అధికారులు


ఇఇ సుమతి
ఎస్టేట్ డిప్యూటీ ఈవో వెంకటేశ్వర్లు
సూపరింటెండెంట్ ప్రసన్న
విజిఒ రాంకుమార్
ఎస్ఇ వెంకటేశ్వర్లు
ఇఇ మల్లికార్జున ప్రసాద్
విజిఒ సురేంద్ర
విష్ణు నివాసం తిమ్మారెడ్డి
జెఇఒ ఆఫీసు సబార్డినేట్ మనోజ్
ఎవిఎస్ఒ శ్రీనివాస్
డిప్యూటీ ఈవో లోకనాథం
డిప్యూటీ ఈవో సెల్వం

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగరంలో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో, వివిధ రకాల షాపులు షోరూములు ముందు త్రివర్ణ పతాకం (జాతీయ జెండా) రెపరెపలాడింది. భారతీయుల బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛ జీవులుగా మారిన 1947 ఆగస్టు 15వ తేదీని గుర్తు చేసుకుంటూ మతాలు కులాలు ప్రాంతాలు వర్గాలకు అతీతంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి వందన సమర్పణ చేసి, స్వీట్లు పంచిపెట్టి, ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో...

టీటీడీ పరిపాలన భవనం వద్ద ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాలకమండలి చైర్మన్ బిఆర్ నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి భాగస్వామ్యంతో మరింత విస్తతంగా సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. దేశ విదేశాల నుండి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు సౌకర్యవంతంగా శ్రీవారి దర్శనం కల్పించేందుకు కషి చేస్తున్న అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. తిరుమలలో శ్రీవారి భక్తులకు అన్నప్రసాదాల్లో మరింత నాణ్యత పెంచి ఎక్కువ మందికి అందిస్తున్నామన్నారు. తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో ఈ ఏడాది మార్చి నుండి భక్తులకు వడ వడ్డింపు కార్యక్రమాన్ని ప్రారంభించాం. తిరుమలలో శ్రీవాణి టికెట్లు పొందే భక్తుల సౌకర్యార్థం ఇటీవల అత్యాధునిక సౌకర్యాలతో నూతన టికెట్ల జారీ కేంద్రం అందుబాటులోనికి తీసుకువచ్చాం. తిరుమల అటవీ ప్రాంతంలో110 శాతానికి పచ్చదనాన్ని పెంపొందించేందకు చర్యలు చేపట్టాం. తిరుమల భద్రతా చర్యల్లో భాగంగా యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. టీటీడీ భద్రతా సిబ్బంది చేసిన కవాతు ఆకట్టుకుంది. ఎవిఎస్‌వో క్రిష్ణయ్య పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. అనంతరం విధుల్లో ఉత్తమసేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 41 మంది అధికారులు, 278 మంది ఉద్యోగులకు, ఎస్వీబీసీలో ఏడుగురు ఉద్యోగులకు ఐదు గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళికష్ణ, సిఇ సత్యనారాయణ, అదనపు సివిఎస్వో శివకుమార్‌రెడ్డి, ఎఫ్ఏ అండ్ సిఏవో బాలాజి, సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో ఆనందరాజు పాల్గొన్నారు.

ఏపీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో : ఎపిఎస్పిడిసిఎల్‌లో జాతీయపతాకావిష్కరణ అనంతరం సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు మాట్లాడుతూ వినియోగదారులకు సంస్థ ఉద్యోగులు సమిష్టి కషితో అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా సంస్థ ఇటీవల జాతీయ స్థాయి అవార్డులను అందుకోవడం గొప్ప విషయమన్నారు. సంస్థ పరిధిలో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ఇప్పటివరకు 8,510 సర్వీసుల ద్వారా 29,535 కిలోవాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అవుతోంది. నారావారిపల్లెతోపాటు రంగంపేట, చిన్న రామాపురం, కందుల వారిపల్లె పంచాయితీల్లో 2,330 సర్వీసులకుగానూ సోలార్ ఫీజబిలిటీ వున్న 1600 సర్వీసులకు సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్ ఏర్పాటు పనులు పూర్తి కావడంతో ప్రస్తుతం 3.5 మె.వా. విద్యుత్తు ఉత్పత్తి అవుతోంది. కుప్పం పరిధిలో నడిమారు గ్రామంలోని మొత్తం 98 సర్వీసులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేశాం. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఛీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, కె. రామమోహన్ రావు, జనరల్ మేనేజర్లు ఎం. శ్రీనివాసులు, సి. ప్రసాద్, డి. సురేంద్ర రావు తదితరులు వున్నారు.

స్విమ్స్, రుయా, ఇఎస్ఐ ఆస్పత్రుల్లో...

స్విమ్స్‌లోఉప కులపతి డాక్టర్ ఆర్‌వి కుమార్ జెండా ఆవిష్కరించారు. సిబ్బంది మొత్తం 63 మందికి గాను 53 మంది శాశ్వత ఉద్యోగులకు, 10 మంది అడహక్ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. రుయాలో సూపరింటెండెంట్ డాక్టర్ రాధాదేవి జెండా ఎగురవేశారు. ఇఎస్ఐ ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యాంబాబు జెండాను ఎగురవేశారు. ఆర్‌ఎంఓ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, స్పెషలిస్ట్ డాక్టర్ కె. పద్మావతి పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్‌లో ఛైర్మన్ డాక్టర్ పరమశివన్, వైసిపి కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి జెండా ఎగురవేశారు.

మహిళలకు చీరలు, గొడుగులు పంపిణీ

కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, గొడుగులు పంపిణీ చేశారు. స్థానిక గాంధీ రోడ్ లోని ఆ సంస్థ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయల్, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మునికష్ణ, సామంచి శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం రెడ్డి, లక్ష్మీపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు అకుంఠిత దీక్షతో సేవలు : బర్డ్ డైరెక్టర్ జగదీష్



వ్యాధులతో బాధపడుతూ తమను ఆశ్రయించే ప్రతిరోగికి మెరుగైన సేవలను అందించేందుకు బర్డ్ వైద్యులు, సిబ్బంది అకుంఠిత దీక్షలో కషి చేయాలని డైరెక్టర్ డాక్టర్ జగదీష్ పిలుపునిచ్చారు. డాక్టర్ జగదీష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సిబ్బంది వైద్యులు రోగులు వారి సహాయకులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అతిపెద్ద ఆర్థోపెడిక్ ఆసుపత్రిగా బర్డ్ గుర్తింపు పొందడంలో వైద్యులు సిబ్బంది కషి ఎంతో ఉందని చెప్పారు దాదాపు 8 లక్షల పైగా సర్జరీలు నిర్వహించి దివ్యాంగులకు, ప్రమాదాల బారిన పడిన వారికి సేవలు అందించామన్నారు.

నగర పాలక సంస్థ కార్యాలయంలో...

తిరుపతి టౌన్ : మేయర్ డాక్టర్ శిరీష త్రివర్ణ పతాకాన్ని నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు. కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, ఆర్‌సి మునికృష్ణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో..

తిరుపతి టౌన్ : జన విజ్ఞాన వేదిక విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి స్వాతంత్ర్య దినోత్సవం, అంతరిక్ష వైజ్ఞానిక సంబరాలు పురస్కరించుకుని స్కూల్స్, కాలేజీల్లో టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర రెడ్డెప్ప ఓ ప్రకటనలో తెలిపారు. 'విశ్వం..భూమి.. స్పేస్ టెక్నాలజీ' కరపత్రాలను విద్యార్థులకు అందజేశారు. ఎనిమిది కాలేజీల్లో టాలెంట్ టెస్టును ఏడో తేదీ నిర్వహించారు. ప్రతిభ కనబరచిన వారికి మెమెంటోస్, సైన్స్‌బుక్స్, సర్టిఫికెట్లు అందజేశారు. జడ్‌పిహెచ్‌ఎస్, ప్లస్ పద్మావతిపురం, శ్రీ పద్మావతమ్మ గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ నర్సింగ్‌లలో జరిగింది. నాయకులు రెడ్డెప్ప, రఫీ, బిర్లానాయుడు, రోటరీ క్లబ్ నాయకులు హేమచందర్, సోము, రవికుమార్, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

వేమన విజ్ఞాన కేంద్రంలో..

తిరుపతి టౌన్ : వేమన విజ్ఞాన కేంద్రంలో గౌరవ సలహాదారు టెంకాయల దామోదరం జెండా ఆవిష్కరించారు. మల్లారపు నాగార్జున, గురునాథం, డాక్టర్ రవీంద్ర, మునిరాజు, లక్ష్మీనారాయణ, ముఖేష్, మునిరామయ్య, బాలకృష్ణ, సాయిలక్ష్మి పాల్గొన్నారు. వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 115 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన 690 మందికి మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.

సామాన్యులకు అందని స్వాతంత్ర్య ఫలాలు : సిఐటియు

తిరుపతి టౌన్ : దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాలు పూర్తయినా నేటికీ ఆ ఫలాలు సామాన్యులకు అందలేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సిఐటియు ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, నాయకులు జయచంద్ర, ఆర్.లక్ష్మి, మునిరాజా, బాలాజీ పాల్గొన్నారు.

ఇంపాక్ట్ ఆధ్వర్యంలో... తిరుపతి టౌన్ : ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ 19, రీజియన్ 14 సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. రీజినల్ ప్రెసిడెంట్స్ తహసున్నీసా బేగం, ముఖేష్ పాల్గొన్నారు. నేషనల్ అడ్వైజరీ బోర్డు మెంబర్ శ్రీధర్ విఠం ర్యాలీ నిర్వహించిన ప్రెసిడెంట్స్‌కు అభినందనలు తెలిపారు. మల్లారపు నాగార్జున పాల్గొన్నారు.

తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్

తిరుపతి టౌన్ : దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుని కర్తవ్యమని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి అన్నారు. తిరుపతి గోవిందరాజస్వామి ఉన్నత పాఠశాల వేడుకల్లో 10వ అదనపు జిల్లా జడ్జి రామచంద్రుడు, తుడా ఛైర్మన్ పాల్గొన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే లిఖించబడుతుందన్నారు. మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు టి.పరంధామనాయుడు అధ్యక్షతన ఘనంగా జరిగింది.

సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో... తిరుపతి టౌన్ : సిటీ చాంబర్ ఆధ్వర్యంలో తిరుపతి రుయా ఆసుపత్రి ఆవరణలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రుయా ఆవరణలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సిటీ చాంబర్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి 200 మంది రోగులకు వారి సహాయకులకు దుప్పట్లను, చీరలను,స్వీట్లను పంపిణీ చేశారు. తిరుపతి కోఆపరేటివ్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఛైర్మన్ కేతం జయచంద్రారెడ్డి జెండాను ఎగురవేశారు. ఎండి శివకుమార్‌రెడ్డి, డైరెక్టర్లు ఖాసిం సాహెబ్, అమరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో : స్వతంత్ర భారతదేశంలో దళిత గిరిజనులకు, ఆదివాసులకు, బడుగు బలహీన వర్గాలకు ఎటువంటి ప్రయోజనం జరగలేదని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి అన్నారు. జీవకోనలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. జిల్లాలో దళిత గిరిజనులపై దాడులు జరుగుతుంటే అధికార, ప్రతిపక్ష పార్టీలు చోద్యం చూశాయే తప్ప, ఏ ఒక్కటీ ఖండించలేదన్నారు. నగరంలో నిన్నగాక మొన్న జేమ్స్‌పై తీవ్ర దాడి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేష్, జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు, నాయకులు సంక్రాంతి వెంకటయ్య, రఘు, కె.వేణుగోపాల్, బుజ్జి పాల్గొన్నారు.


తిరుపతి సిఐటియు కార్యాలయంలో..


వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో..







స్విమ్స్ ఆస్పత్రిలో..

విఆర్వో మస్తాన్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న వీఆర్వో మస్తాన్ సాహెబ్

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: యర్రావారిపాలెం మండలం, చింతగుంట పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న వీఆర్వో మస్తాన్ సాహెబ్ 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా బెస్ట్ వీఆర్వో అవార్డు అందుకున్నారు. గతంలో కూడా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్నట్లు వీఆర్వో తెలిపారు.

వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో జెండా పండుగ



ప్రజాశక్తి - రామచంద్రపురం: మండలంలోని సి రామాపురం వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌వి డిఫెన్స్ అకాడమీ విద్యాసంస్థల చైర్మన్ డా. బి. శేషారెడ్డి హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధత దేశ భవిష్యత్తుకు ఎంత ముఖ్యమో వివరించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ బి.శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దేశ భక్తి కలిగి దేశ సేవ చేయడానికి ఇప్పటి నుండే అడుగులు వేయడానికి కావలసిన ప్రేరణను కలిగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా అవార్డు



ప్రజాశక్తి - గూడూరు టౌన్: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసినందుకు గూడూరు ఎంపిడిఓ మధుసూదన్ రావు, డిప్యూటీ ఎంపీడీవో మోహన్‌లు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు మరింత బాధ్యత పెరిగిందన్నారు.

ఉత్తమ సేవకురాలు యంఈఓ హేమమాలిని



ప్రజాశక్తి - పిచ్చాటూరు: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను, పిచ్చాటూరు మండల విద్య శాఖ అధికారిగా పనిచేస్తున్న ఎంఈఓ హేమమాలిని స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో పలువురు నాయకులు, అధికారులు ఆమెను అభినందించారు.

ముని కృష్ణయ్యకు ప్రశంస





ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న చల్లా ముని కృష్ణయ్య, జిల్లా కలెక్టర్, మంత్రి ఆనం రామ్‌నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగి ప్రశంసా పత్రం అందుకున్నారు.

ఎఫ్‌ఆర్‌ఓ సుదర్శన్ రెడ్డికి ప్రశంసా పత్రం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి అటవీ శాఖ ఎస్వీఎన్పి రేంజి ఫారెస్ట్ రేంజ్ అధికారి సుదర్శన్ రెడ్డికి విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అందుకున్నారు.

ఏర్పేడులో పలువురికి అవార్డులు



తహశీల్దార్ ఎం. భార్గవి



గుర్రం మునీంద్ర బాబు

ప్రజాశక్తి -ఏర్పేడు: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు చేతుల మీదుగా ఏర్పేడు మండలంలో పలు శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు అవార్డులను అందుకున్నారు. వీరులో ఉత్తమ తహశీల్దార్‌గా ఎం.భార్గవి, ఉత్తమ కానిస్టేబుల్‌గా గుర్రం మునీంద్ర బాబు, ఉత్తమ విలేజి వెటర్నరీ అసిస్టెంట్‌గా వి.విశ్వేశ్వరయ్య (ఆర్‌వి కండ్రిగ)లు ఉన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతి సిమ్స్ హాస్పిటల్‌కి ఎదురుగా ఉన్న నెహ్రూ మునిసిపల్ గ్రౌండ్ లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం తెలిపారు. ఆయన మాట్లాడుతూ తన భార్య అయిదవ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరానికి కార్పొరేట్ హాస్పిటల్ వైద్య నిపుణులతో వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అన్ని రకాల జబ్బులకు వైద్యాన్ని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి బాల ఆంజనేయ స్వామి, తెలంగాణ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్, జిల్లా ఉన్నతాధికారులు, ప్రముఖ రాజకీయ నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుడిమల్లం ఆలయం దర్శించండి

ప్రజాశక్తి-ఏర్పేడు: గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయానికి విచ్చేయాలని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకి గుడిమల్లం ఆలయానికి కాబోయే చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వాహణాధికారి రామచంద్రారెడ్డి ఇరువురు తిరుమలలోని మైథిలి కన్స్ట్రక్షన్ మైనింగ్ సంస్థ నిర్వహించిన భవనంలో కలిశారు. శ్రీ పరశురామేశ్వర స్వామి వారి దర్శనానికి రావలసిందిగా కోరుతూ ఆలయ చరిత్ర గల పుస్తకములను అందించారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి పట్టు వస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి - రామచంద్రపురం(పాకాల): మండలంలో ఊట్లవారిపల్లి శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రమణేశ్వర స్వామి 77వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కే మురళీమోహన్, కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ పరిపాలన అధికారి పెంచల్ కిషోర్ కుమార్, పులివర్తి వినిల్ దంపతులు శుక్రవారం ఉదయం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు, ఆలయం ఈవో యువరాణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సుదర్శన ప్రసాద్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా తిరంగా పండుగ

ప్రజాశక్తి యంత్రాంగం:

–దొరవారసత్రంమండల కేంద్రలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో 79వ స్వతంత్ర దినోత్సవని ఘనంగా నిర్వహించారు.

– బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని పోలీస్ స్టేషన్లలో, తహశీల్దారు, ఎంపీడీఓ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోవ్సవ వేడుకలు నిర్వహించారు.

– పాకాల, డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాని హాజరై జెండాను ఎగురవేసి, వందన సమర్పణ చేశారు. మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాలు, సబ్ రిజిస్టర్ కార్యాలయం, కోర్టు, విద్యుత్ శాఖ కార్యాలయాలలో జెండా ఎగురవేసి వేడుకలను నిర్వహించారు.



– ఆర్.సి పురం మండలంలో వాడవాడలా మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడేలా ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ పరపతి సహకార సంఘం (సింగల్ విండో) కార్యాలయంలో, తహశీల్దారు, ఎంపీడీవో కార్యాలయలల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

–శ్రీసిటీలో, స్థానిక బిజినెస్ సెంటర్ ప్రాంగణం వద్ద నిర్వహించిన స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శ్రీసిటీ ఇన్చార్జి డీఎస్పీ జి.చెంచుబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది కవాతు నిర్వహించారు.

– నాగలాపురం మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో, పాఠశాలల్లో త్రివర్ణ పతాకం ఎగరవేసి వందనం సమర్పించారు.

– గూడూరు, అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా జాతీయ జెండా ఎగురవేశారు. గూడూరు పురపాలక కార్యాలయంలో పురపాలక కమీషనర్ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డి.ఎస్పీ గీతా కుమారి చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి నాగపవన్ జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గూడూరు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ గురవయ్య జెండాను ఎగురవేశారు. దర్గా వద్ద దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అరుంధతి వాడ ప్రాంతంలో ఉన్న మున్సిపల్ స్కూల్ వద్ద లైన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ, గూడూరు టౌన్ క్లబ్, గూడూరు వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

– పుత్తూరు బలిజ భవనం ప్రథమ వార్షికోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పుత్తూరు బలిజ సంఘం అధ్యక్షుడు పసుపులేటి శివయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం బలిజ భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం నూతన భవనంలో వార్షికోత్సవ శుభసందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

– పుత్తూరు రూరల్ మండలం, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు ఉపాధి



శ్రామికులు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రామసముద్రం, అమృత సరోవర్‌లో నిర్వహించారు.

– శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా 79వ పంద్రాగస్టు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులను ఈ సందర్భంగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అంజూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా పండుగ జరిగింది. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు ముత్యాల వేణుగోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలువురు సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు. వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో సీఐలు గోపి, నాగార్జున రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో డీఐ ప్రశాంతి, శ్రీకాళహస్తి జిల్లా అదనపు కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు శ్రీనివాస్ నాయక్, బేబీ రాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంజీఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో డైరెక్టర్ మయూర్, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రిన్సిపల్ ఈశ్వరయ్య, కసాగార్డెన్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపల్ మాధవి లత జాతీయ జెండాను ఎగరవేశారు.

– తడ మండలం, అండగుండాల, మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెడ్మాస్టర్ రఘురామయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ నాటికలను, గేయాలను విద్యార్థులు ప్రదర్శించారు.

– శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, కులసచివులు పి భాస్కరుడు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రిన్సిపల్ డా. తిరుమల నారాయణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, డీఎస్ఏ అధికారులు పాల్గొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విసి ఆచార్య ఉమ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. యస్వీయు నెహ్రూ ప్లాజా వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇంచార్జీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో కళాశాల అధ్యక్షులు డా.సి.భువనేశ్వరి అధ్యక్షతన స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.

– తిరుపతి, జీవకోన విశ్వం హైస్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విశ్వం విద్యాసంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వ చందన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– ఏ.రంగంపేట, సాయినాథ్ నగర్ మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఛాన్సలర్ డాక్టర్ మంచు మోహన్ బాబు, ప్రో ఛాన్సలర్ మంచు విష్ణులు పతావిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు.

– తిరుమలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను టిటిడి ఘనంగా నిర్వహించింది. టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. గోకులం విశ్రాంతి భవనం, క్యాంపు కార్యాలయంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి జాతీయ జెండాను ఎగురవేశారు.

– వాకాడు మండల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు జాతీయ జెండా ఎగరవేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగురవేసి వందనం చేశారు.

– పుత్తూరు వివేకానంద, స్వామి వివేకానంద పాఠశాలల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డి.సదాశివం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

– ఏర్పేడు సమీపంలోని, ఐఐటి తిరుపతిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐఐటి డైరెక్టర్, ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేసి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు.

–ఏర్పేడు, భారతీయ విజ్ఞాన విద్యా పరిశోధన సంస్థ (ఐజర్) తిరుపతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐజర్ డైరెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

– తిరుపతి రీజియన్–14లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఇంపాక్ట్ ఇంటర్‌నేషనల్ ఘనంగా నిర్వహించింది. కార్యక్రమ



నిర్వహణకు సహకరించిన గంప నాగేశ్వరరావుకు, జాతీయ అధ్యక్షురాలు మాధవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో రీజినల్ ప్రెసిడెంట్స్ పంచ ముఖేశ్వరరావు, తహసునిసా, మల్లారపు నాగార్జున, డాక్టర్ రవీంద్ర, లక్ష్మీనారాయణ, సోమశేఖర్, మునీంద్ర, కుమార్, ధనుంజయ, సిబ్బంది, జయశంకర్, ఆనంద్, మధు తదితరులు పాల్గొన్నారు.

– కరకంబాడి, శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. జయచంద్ర జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గ్రామీణ క్రీడోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయు సహకారంతో ఈషా ఫౌండేషన్ గ్రామీణ క్రీడోత్సవం కార్యక్రమాన్ని యూనివర్సిటీ క్యాంపస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ ఇంచార్జ్ విసి సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆచార్య అప్పారావు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెరుగుతాయన్నారు. ఈషా ఫౌండేషన్ తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 12 జిల్లాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఒకే గ్రామానికి చెందిన పురుషులకు వాలీబాల్, మహిళలు త్రో బాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈశా ఫౌండేషన్ కోయంబత్తూర్ కోఆర్డినేటర్ స్వామి దక్షరి, వాలంటీర్ బృందం, క్యాంపస్ స్కూల్ హెచ్‌ఎం షకీనమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు షణ్ముఖం ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీపద్మావతి మహిళా హాస్టల్ భవనం ప్రారంభం



ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల కోసం నిర్మించిన హాస్టల్ బిల్డింగ్‌లోని మొదటి దశలో 28 గదులను విశ్వవిద్యాలయ ఇంచార్జ్ విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, పూర్వవిద్యార్థుల సంఘం పక్షాన శివరామిరెడ్డి కలసి శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు సభ ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్ కళాశాలలో విద్య పూర్తి చేసిన వారు మంచి స్థితిలో వుంటూ ఇప్పుడు చదువుతున్న విద్యార్థినుల కోసం నిర్మించిన బిల్డింగ్ తొలి భాగాన్ని ప్రారంభించడం ఆనందంగా వుందని, ఈ బిల్డింగ్ సముదాయానికి 'శ్రీ పద్మావతి మహిళా హాస్టల్ 'అని నామకరణం చేయడం సందర్భోచితంగా వుందని, ఇందులో28 గదులు, డైనింగ్ హాల్, రిక్రియేషన్ గది ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

58వ రోజూ నిరసన దీక్షలు

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: రామారావుని బదిలీ చేయాలని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు డిమాండ్స్ సాధన కోసం చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం నాటికి 58వ రోజుకు చేరాయి. జాయింట్ సెక్రటరీ చిరంజీవి మాట్లాడుతూ రామారావుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రామారావుపై చర్యలు తీసుకునే వరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు

మహారాజశ్రీ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టుల్

I.A.No. 374/2023,
O.S.No. 55/2017

1. Kanakanambedu Mallikeswara Setty (Died)
2. Kanakanambedu Maruganam Setty (Died)
3. Kanakanambedu Shanmugam Setty and others ... **Petitioners/Plaintiffs**

Vs

1. Eswaravaka Prabhakar Reddy (Died) and others ...**Respondents/Defendants**

Notice to
R2: SK Ansari, Father name not known
R5: Parvathareddy Munisekhar, S/o. Munirathnam Reddy.
R7: N. Mahendra, Father name not known, all are residing at Tada kandriga Village, Tada Mandal, Tirupati Dist.,

ఆక్షేపణ నోటీసు

పై నెంబరు పిటిషన్‌లో ఒకటవ రెస్పాండెంట్ చనిపోయినందున ఆయన వారసులుగా రెస్పాండెంట్స్ 9 to 11ను చేర్చుటకు జరిగిన 120 రోజుల ఆలస్యమును మన్నించమని కోరుచూ పైకోర్టులో పిటిషన్ పెట్టి ఉన్నందున మీకు నోటీసు నిమిత్తం తేది 22.08.2025న వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరుగానీ, మీ తరపున వకీలు గానీ పై కోర్టుల్ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
వేనాటి చంద్రశేఖర్ రెడ్డి
పిటిషన్/వాదులు తరపున వకీలు, నెల్లూరు.

మహారాజశ్రీ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ విజయవాడ వారి ముందు
ఎఫ్.ఎ. నెం. 8/2025

బిట్వీన్ :
ఆర్1) ప్యూర్ రిసొల్యూట్
2) మెస్సర్స్ పుర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అండ్ అనదర్ ..... అప్పిలెంట్స్

అండ్

పంత్రాంగం హేమలత అండ్ అనదర్ .... రెస్పాండెంట్స్

ఆర్2 : మెస్సర్స్ సిరి చందన ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై ఇట్స్ ఆథరైజ్ సిగ్నెచరి, ఆథరైజ్డ్ డీలర్ అండ్ సర్వీస్ సెంటర్ ఫర్ పుర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం. 22–11–23, రేణిగుంట రోడ్డు, తిరుపతి – 517501, ఎ.పి.

పై నెంబరు అప్పీల్ ప్రతివాది నెం. రెస్పాండెంట్ నెం.2 పై రాష్ట్ర వినియోగదారుల వివాదల పరిష్కార కమీషన్, విజయవాడ వారి ఎదుట హాజరు నిమిత్తం ది. 1–9–2025 వాయిదా అయివున్నది. కావున పై ప్రతివాది రెస్పాండెంట్–2 ది. 1–9–2025న ఉదయం 10–15 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేని యెడల వాదిపై పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ ఉత్తర్వులననుసరించి)


డి.శ్రీరామ్ పవన్‌కుమార్,
అడ్వకేట్,
డోర్ నెం. 45/4–2/3ఎ, సెకండ్ ఫ్లోర్
ఆర్.కె. ఎన్‌క్లేవ్,శ్యామ్‌నగర్,
లబ్బీపేట, విజయవాడ – 520010,
సిహెచ్‌ఆర్ లీగల్ అసోసియేట్స్.
సెల్ నెం. 9492941223.

నారావారిపల్లె పైలెట్ ప్రాజెక్టుకు స్కోచ్ అవార్డు



ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి): తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారిపల్లెలో 'పీఎం సూర్య ఘర్' పథకం కింద సౌర విద్యుత్ పైలట్ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా అమలు చేసి నందుకు కేంద్ర ప్రభుత్వం అధికారులకు స్కోచ్ అవార్డు ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రతి ఇంటిని సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ మొదలైంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా, నారావారిపల్లె, పరిసర మూడు పంచాయతీలైన కందులవారిపల్లె, ఎ. రంగంపేట, చిన్న రామాపురంలో మొత్తం 1,649 ఇళ్లపై సౌర ఫలకాలను కేవలం నాలుగున్నర నెలల్లోనే అమర్చారు. దీనికోసం మొత్తం రూ.20.68 కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రాజెక్టులో ఒక్కో యూనిట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ. 60,000 రాయితీ ఇవ్వగా, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించింది. ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో, ఒక్క నెలలోనే 2.30 లక్షల యూనిట్ల విద్యుత్ ఆదా అయింది. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసినందుకు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు స్కోచ్ పురస్కారం లభించింది. సెప్టెంబర్ 20వ తారీకున ఢిల్లీలో జరిగే అవార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, పైలెట్ ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ సుశీల దేవి స్కోచ్ అవార్డును అందుకోనున్నారు. స్కోచ్ అవార్డు రావడం పట్ల అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం




ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం వారి సౌజన్యంతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ మంజునాథ గౌడ, విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుప్పయ్యల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఘనం గా శాలువా కప్పి సన్మానం. కోవిడ్ 19 వంటి విపత్కర పరిస్థితుల్లో వారి శ్రమ అద్భుతమని కొనియాడారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు 1116 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రామలింగం, జిల్లా ఉపాధ్యక్షులు రవిశంకర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కృపావర్మ, ఆర్గనైసేడ్ సెక్రటరీ వి.వి.రమణయ్య, అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.వి.రమేష్, మాధవయ్య నాయుడు, శివ ప్రసాద్, అరుణాచలం పాల్గొన్నారు.

వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కంఠా



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాళహస్తికి చెందిన కంఠా ఉదయ్ కుమార్ నియమితులయ్యారు. పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. తనకు పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఉదయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

విద్యాస్ వికాస్ స్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా, బుచ్చినాయుడు కండ్రిగ మండలం, విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను కరెస్పాండెంట్ విద్యాప్రకాష్ రెడ్డి అధ్యక్షతన, ప్రిన్సిపాల్ మేరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : శ్రీ శక్తి పేరుతో మహిళలకు సీఎం చంద్రబాబు ఉచిత బస్సు ప్రయాణాన్ని కానుకగా ఇచ్చారు. సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చారని ఎమ్మెల్యే గాలిబాను ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచిత బస్సు పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్స్ రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముగం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ డిఎస్‌గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : మహిళా సాధికారత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో నుంచి స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళలంటే చంద్రబాబు కు ఎనలేని గౌరవమన్నారు. మహిళా సాధికారత కోసం డ్వాక్రా సంఘాల రూపకల్పనకు చంద్రబాబు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. నేడు స్త్రీ శక్తి పథకం పేరిట ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ వారికి మరింత బాసటగా నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి, డిపో మేనేజర్ మునిచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



కొడుకు డ్రైవర్..అమ్మ కండక్టర్..!!

శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తానే స్వయంగా డ్రైవర్ అవతారం ఎత్తి బస్సు నడిపారు. ఆయన తల్లి బొజ్జల బృందమ్మ కండక్టర్ గా మారి ఉచిత టికెట్లును మహిళలకు అందజేశారు.



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : సీఎం చంద్రబాబునాయుడు ద్వారానే రాష్ట్రంలో మహిళలకు తగిన ప్రాధాన్యత లభిస్తుందని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండులో స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం సాగించవచ్చునన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డనరి, మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ప్రెస్ సర్వీస్సులలో ప్రయాణాలు సాగించేలా వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ గీతాకుమారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డీఎం వెంకటేశ్వర్లు, నెల్లబల్లి భాస్కర్రెడ్డి, కిషోర్ నాయుడు, ఆరికట్ల మస్తాన్ నాయుడు, వెంకటేశ్వర్లురాజు, మట్టం శ్రావణి, లీలావతి, అబ్దుర్రహీం, బిల్లు చెంచురామయ్య, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు అందించాలని శ్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు ప్రారంభించడం జరిగిందని, ఈ శ్రీ శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. శుక్రవారం మంగళం పరిధిలోని తిరుపతి–కరకంబాడి ప్రధాన మార్గం రవాణా శాఖ



కూడలిలో ఆర్డీవో రామ్మోహన్, ఆర్టీవో మురళీమోహన్, ఎంపీడీవో రామచంద్ర, తెలుగు మహిళా నేత పులివర్తి సుధారెడ్డిలతో కలిసి పూజలు నిర్వహించి ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీ శక్తి పథకం ప్రారంభించారు. అనంతరం మహిళలందరినీ బస్సులో ఎక్కించుకొని తానే స్వయంగా బస్సు బస్సు నడిపారు ఎమ్మెల్యే పులివర్తి నాని. అంతకుముందు మహిళలందరూ సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మంగళం డిపో మేనేజర్ సుధాకరయ్య, సీఐ పద్మావతి, ఎమ్మెస్ కళావతి, టిడిపి తిరుపతి రూరల్ మండలం ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి, మంగళం పరిధిలోని ఐదు గ్రామపంచాయతీలకు సంబంధించిన టిడిపి క్యాడర్, ఆర్టీసీ మంగళం డిపో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE,
(SENIOR DIVISION) GUDUR
I.P.NO. 29/2025

పెరికల చిన్నయ్య **...పిటిషనర్**

Vs

1. ఈదగాలి ప్రభావతమ్మ
2. పెరికల పాపయ్య
3. గుండుబోయిన రాఘవులు
4. బోనుబోయిన మస్తానయ్య
5. పెరికల నరేంద్ర **...రెస్పాండెంట్స్**

జనరల్ నోటీసు

పై నెంబరు ఐ.పి.లో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా తీర్మానించమని కోరుతూ పైన తెలిపిన కోర్టులో డెటార్ ఐ.పి.దాఖలు చేసియున్నందున సదరు డెటార్ ఐ.పి. విషయమై ఎవ్వరికి ఆక్షేపణలు ఉన్న యెడల తేది 08.09.2025 ఉదయం 10:00 గం॥లకు పైన తెలిపిన కోర్టులో హాజరై తెలుపుకోవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు
S. SRINIVASULU, B.A., B.L
పిటిషనర్ అడ్వకేట్, గూడురు.

మహా రాజ రాజశ్రీ గౌరవనీయులైన అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు, తిరుపతి
ఐ.ఎ.నెం.199/2025/
క్రెడిటర్ ఐ. పి. నెం.33/2024

కోలా హరిప్రసాద్, S/o కె.దొరస్వామి, డోర్‌నెం.10–6–271, గిరిధర్ దాస్ లైన్, తిరుపతి. **... పిటిషనర్**

వర్సెస్

సి.వి.హరిరావు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

1వ ప్రతివాదికి నోటీసులు

సి.వి.హరిరావు తండ్రి సి.వి.రామారావు, డోర్ నెం.22–18–19/హెచ్, వార్డు నెం.22, గరుడాద్రి నగర్, రెడ్డి భవన్ ప్రక్కన, తిరుపతి.

పై దావానందు పై పేర్కొన్న సి.వి.హరి రావు 1వ రెస్పాండెంట్‌గా యుండి కోర్టు సమన్లు అందజేయుటకు అందుబాటులో లేనందున పై గౌరవ కోర్టు వారు తేది. 04.08.2025న ఐ.ఎ.నెం. 199/2025/క్రెడిటార్ ఐ.పి. 33/2024 పత్రికా ప్రకటన ద్వారా పై దావా సమాచారాన్ని రెస్పాండెంట్కు తెలియపరచమైనది. తదుపరి వాయిదా తేది.03.09.2025.

పై పేర్కొన్న ప్రతివాది సి.వి. హరి రావు తేది. 03.09.2025న ఉదయం 10.30 గంటలకు పై పేర్కొన్న కోర్టు వారి ముందు హాజరు కావలెనని లేదా వారి తరపు న్యాయవాది హాజరు కావలెనని మరియు మీ ఆక్షేపణలు తెలుపగలరు. అట్లు హాజరు కానిచో కోర్టు వారు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు.

వాయిదా తేది. 03.09.2025

పి.సురేష్ బాబు,
యన్.భార్గవ,
న్యాయవాదులు, తిరుపతి – 517 501
సెల్:9440256731, 9493880753